■ ఇందిర ఉత్తరం రాసింది. ఉత్తరం కాదు, పిడుగు అంటే నబబేమో!— చింత ఆశ్చర్యకరమైన విషయాన్ని మోసు కొచ్చిందిది!! — రాసినది మూడుముక్కలే. చాలుగో వాక్యం 'ఇంతే సంగతులు -' అని!

చాలదూ—గంగిగోవుపాలు గరిటెడైనను చాలు!!

ఉత్తరంలో ఉన్నది రెండు ముక్కలైతేనేం, విశేషమనే దొకటుంటే చాలు!

ఇందిర రాసిందిది— 'ఇన్నాళ్లకైనా ఒక మంచిపని చేశాననే సంతృప్తి నాలో ఈవేళే మిగిలింది. ఉద్యోగానికి రాజీనామా చేసేసి ఈ పల్లెటూర్లో ప్రశాంతంగ నిట్టూర్పు విడుస్తోంటే ఎంత తృప్తిగ ఉందో తెలుసా? నువ్వు ఈ వూరికొస్తే నీకూ తెలుస్తుంది, రాజీనామా చేసికాదు, సెలవు పెట్టిరా! ఇంతే సంగతులు — నీ ఇందు.'

ఆశ్చర్యపోయినమాట నిజం! ఇందిర రాజీనామా చేసేసింది!! ఎంత ధైర్యం దీనికి!!!

బి. ఏ. లు పాసయి రోడ్లమీద తిరుగుతున్న లక్షలమంది కథ ఇందుకి తెలియనిది గాదు. తనకు రావాల్సిన ఉద్యోగం కన్నా చాల తక్కువ ఉద్యోగంచేసి, చేస్తూ, ఆత్మవిశ్వాసం కోల్పోయిన 'అండర్ ఎంప్లాయిడ్'ల కథా ఇందుకు తెలుసు — అయినా రాజీనామా!!

ఉత్త ఆవేశం. అంతే, ఆవేశం మించి మరేమీకాదు. ఆవేశంలో ఈవేళ రాజీనామా చేసినా, రేపు గురించి ఆలోచన ఎంత భయంకరంగ ఉంటుందో ఇందుకు తెలుసు.

అయినా— 'ఈ పల్లెటూళ్లో ప్రశాంతంగా గాలి పీల్చుకొంటూంటే ఎంతో సంతృప్తిగ ఉంద'ట—ఇదంతా ఆత్మవంచన. ఒకరోజు సెలవు పెట్టమంటే ఏడ్చిపోయే ఇందు ఉద్యోగం వదులుకొని ఆత్మ సంతృప్తిని అనుభవిస్తోందిట — నాన్సెన్స్ అండ్ నథింగ్ బట్ నాన్సెన్స్!!

అయినా ఆ పల్లెటూరి గురించి నాకు చెబుతోంది ఇందిర! నిజమే, అది ఇందిర పుట్టిన ఊరు. అలాగని నాది కాదనికాదు.

ఇద్దరం అక్కడే పుట్టి పెరిగాము. అక్కడితో కథ ఆగిపోలేదు. ఇద్దరం కలిసి నగరం వచ్చి కాలేజీలో చేరాము— ఇంత జరిగినా, అది ఆ పల్లెటూరి గురించి అక్కడ వీటూర్పు విడవటంలో గల తృప్తి గురించి చెబుతోంటే నవ్వొస్తోంది?

అయినా ఒకసారి వెళ్లొస్తే బాగుంటుంది— అమ్మను, నాన్నను, బుజ్జిని, వాణిని చూసి చాలకాలమే అయింది. ఒకసారి వెళ్తే, వీళ్ళందర్నీ చూసినట్లూ ఉంటుంది. ఇందిర కింత పొగరెలా వచ్చిందో అదీ తెలుస్తుంది. ఔను, వెళ్ళాలి!!

మా ఊరెళ్ళాలనే నిర్ణయం ఒకసారి చేసుకొంటే, అది క్షణక్షణానికీ ధృడమవుతూనే వస్తుంది కానీ ఆ కోరిక చావదు. పుట్టినిల్లన్నా, పుట్టిన ఊరన్నా ఈ జీవుడికింత ఆపేక్ష, ఆప్యాయత ఎందుకో? —

ఏమో, కొన్ని ప్రశ్నలే ఉంటాయి. వాటికి జవాబులుండవు.

మర్నాడు పొద్దున్నే సెలవు కోసం అప్లికేషన్ ఇస్తోంటే సూపరిండెంట్ నాకేసి అదోలా చూసి నవ్వాడు — 'ఏమిటండీ, ఏమిటి సంగతి?...ఏమైనా...?...'

ఆ ఏమైనా అంటే ఆయన ఊహాలో పెళ్లి చూపులు.

'ఉహూ, అలాటివేం లేవండి —' నవ్వుతూ అన్నాను నేను.

'ఆడవాళ్లకు సిగ్గందం కావచ్చు కానీ అబద్ధాలు మాత్రం కావండీ—'

'అవునండీ, అబద్ధాలు చెబితే ఆడపిల్లలు పుడతారంటారు గానీ అబద్ధాలు ఆడపిల్లలకు అందం అని మాత్రం అనరండీ! — కదూ సీతాజీ! —' రాజారాం నవ్వుతూ అన్నాడు.

'సీతాజీ ఏమిటండీ, నేతాజీలాగ! సీతా అనండి వర్వాలేదు. లేకపోతే సీతగారూ అనైనా...'

'సీతగారు ఏమిటండీ పీతగారులాగ...' అన్నాడు రాజారాం. నాకు ఆపుకోలేనంత నవ్వొచ్చింది. పకపకా నవ్వాను.

'ఇదంతా ఆబాపతు' లాగానే ఉందే...' రాజారాం గట్టిగనే అన్నాడు.

నా మెతో సిగ్గనిపించింది — ఆ ఊహ మనసులో మెదలగనే ఎందుకో ఒళ్లంతా సిగ్గుతో కుంచించుకు పోతోంది నాకు తెలుసు, నేను ఆడదాన్నని. ఒకరోజు కాకపోతే ఒకరోజు గృహిణిగ మారి, నా కుటుంబాన్ని...ఛ — అపుడే అన్నీ మొదలు, పిల్లలు, ఇల్లు...

ఇందు ఇందుకే రాజీనామా ఇచ్చిందేమో?

ఏమో—ఆ మొద్దు నాకు తెలీకుండానే...ఎంతకైనా తగును!!

పెళ్లి సెటిలయిపోయింది కాబోలు, ఉద్యోగానికి రాజీనామా చేసేసింది. ఇంకేముందీ, ఇంతటితో ఇందిర కథ సమాప్తం కాబోలు—రాస్కెల్!!

ఆవేళ సాయంత్రం బయలుదేరిన నేను ఇల్లు చేరేసరికి తెల్లగ తెల్లవారిపోయింది నేను ముందు ఇందిర ఇంటికే వెళ్లాను. ఇంకాలేవలేదది. ఆ తర్వాత ఇంటికెళ్లాను' ఇంటికి అకస్మాత్తుగ వెళ్లేసరికి, అమ్మా నాన్న ఆశ్చర్యపోయారు. బుజ్జీ, వాణి సంతోషించారు.

ఇందిరొచ్చింది కొంతసేపటికి. పలుకరించాను—'అదికాదే, కాకితోనైనా కబురంపక ఏమిటే ఈ రాక? —' అడిగింది ఇందిర.

'పట్నంలో ఆ గాలిపడటం లేదే! పల్లెటూర్లో ప్రశాంతంగా గాలి పీల్చుకొంటూ ఆత్మసంతృప్తితో కాలం గడుపుదామని! అంతే!—'

'నీకు ఒళ్ళు పొగరే సీతా!—'

'నాకా? ఛ! ఏదే? నీకున్నదాంట్లో సగమేగా నాకున్నది! నువ్వు రిజైన్ చేసి వచ్చావు, నేనైతే సెలవుపెట్టి వచ్చా!—'

అమ్మ ఆశ్చర్యపోయి అడిగింది—'అదేమిటమ్మా, నువ్వు రిజైన్ చేశావా?'

'అవునండీ, అమ్మ మీకు చెప్పలేదా?'

'నువ్వే చెప్పలేదుగానీ అమ్మ చెప్పలేదా అని అడుగుతావేం?' నిష్ఠూరంగ అంది అమ్మ.

'ఏంలేదులెండి — ఈమధ్య ఇంటికెవరొచ్చినా ఇదే సోది—'

'ఔనుగానీ, ఎందుకూ రిజైన్ చేసింది? —' నేను అడుగుదా మనుకున్న ప్రశ్న ఇది. అమ్మ అడిగింది.

'ఉద్యోగం అంటే విసుగొచ్చిందనుకోండి, వెధవ ఉద్యోగం...'

ఈ జవాబు అమ్మకోసం. నాకయితే ఇంకో జవాబు వచ్చి ఉండేది. నాకా నమ్మకం ఉంది తెలుసుకోవాలి — ఎందుకు తొందర పడిందో? — బహుశా...

'ఇందూ, పెళ్లేదైనా సెటిలయిందేమిటి? —'

'నీకా? నాకా?—'

అమ్మ నవ్వింది ఇందిర ఇచ్చిన జవాబుకు—' 'ఏ మాటా నిజమే తల్లీ దీనికి చెయ్యాలి—'

'ఇంతకీ నీ సంగతి చెప్పవేం?'

'పెళ్లీలేదు, పెటాకులూ లేదు—'

'పెళ్లి లేదు? అయితే మరింకేమిటి?'

ఇందు తొందరపడింది నిజం!!

పెళ్లి కాక, ఉన్న ఉద్యోగానికి నీళ్లొదులుకొని ఇందిర ఏం చేస్తుంది? ఏమిటి దీని ఉద్దేశం? ఇక్కడ ఉండదలుచుకొన్న నాలుగు రోజులలోగా ఈ విషయం తేల్చుకొని వెళ్లాలి. నా పిచ్చిగానీ ఇంకో గంటకు ఇందిరే చెప్పేస్తుంది!!

కాఫీ తాగి ఇందిర వాళ్ల ఇంటికి బయలుదేరాము. ఇంట్లో కెళ్ళేసరికి ఇందిర వాళ్లమ్మగారు పిలిచారు నన్ను— 'సీతమ్మ తల్లీ—మాట! నువ్వు ఇందిరకు పంచ ప్రాణాలు కదూ! కొంచెం దానికే మొచ్చిందో కనుక్కో మాయరోగం! ఒక్క ముక్క అంటే ఒక్కముక్క చెప్పి చేసుండ కూడదూ ఆపనేదో?—'

విసురుగ అంది ఇందిర— 'ఇదిగో అమ్మా, ఆఖరిసారిగ చెబుతున్నా—మాయ రోగం, పెద్దరోగం నాకే వచ్చాయి అని చెప్పాగా! ఇంకా అందరితోటి ఎందుకీ ప్రస్తావన?—'

'నీకు సీత 'అందరూ'టే?—'

'కాదు—నాకు అందరూ సీతే! నీ ఘోష అంతా సీతతోటి చెప్పుకో. అంతేగాని ఇంకెవరితోనైనా అన్నావంటే మాట దక్కదు—' ఎంత విసురుగ అందో, అంత విసురుగనే వెళ్లిపోయింది ఇందిర.

నేను, ఇందిర వాళ్లమ్మగారు ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోకుండానే, మళ్లీ వచ్చింది ఇందిర— 'ఇదిగో సీతా! మాట. ఒక గంటో రెండుగంటలో రామాయణమంతా వినిరా! నేను మీ ఇంట్లోనే ఉంటాను, సరేనా?—'

వెళ్లిపోయింది ఇందిర.

నా మనసెందుకో గాయపడింది. ఇక ఇందిర వాళ్లమ్మసంగతి...

'విన్నావా సీతా! ఆ విసురూ, ఆ పొగరూ...'

రసవర్గాలు — గుణాలు :

పసుపు

చారు, పులుసు, కూరలు, పచ్చళ్ళు మొదలగు వానిలో చిటికెడు పసుపుగుండ వేస్తూంటారు. చంటిపిల్లలకు మనవాళ్ళు ఉగ్గులో కొంచెం పసుపుగుండ వేసి పడుతూంటారు. అంతేకాక భారతనారికి పసుపు పరమ పవిత్రమైనది.

పసుపు వేడి చేసి ఆర్పుతుంది. శ్లేష్మాన్ని, మేహాన్ని హరిస్తుంది రక్తాన్ని శుభ్ర పరుస్తుంది. జఠరదీప్తి నిస్తుంది. జీర్ణశక్తిని పెంపొందిస్తుంది

క్రిమిరోగం, దగ్గు, జ్వరం, కుష్టు, దురద, మేహవ్రణములు కఫరోగాలు, మూత్రం వెంట నుద్దపడే మేహరోగం, ఉబ్బు, పాండువు కామెర్లు గలవారికి మేలు చేస్తుంది. గుండెకు పొట్టకు బలాన్ని యిస్తుంది. నీళ్ళ విరేచనాలు కడతాయి. కళ్ళకు కాంతినిస్తుంది. లివర్‌లో పుండయే రోగాన్ని మాన్పుతుంది. లివర్‌ని శుభ్రపరుస్తుంది

పసుపు కొమ్ము నిప్పుల మీద కొద్దిగా కాల్చి నములుతున్నట్లయితే పళ్ళనొప్పులు తగ్గుతాయి. అంతేకాక ఒగర్పుగల దగ్గు తగ్గుతుంది

పసుపుగుండ పరిశుభ్రమైన నీళ్ళలో కలిపి గడ్డల పైనగాని వ్రణాల పైనగాని వేసి కట్టుకడితే అవి తగ్గుతాయి.

కొంచెం పసుపు నల్లమందు, పటిక కలిపి— కళ్ళకు పట్టువేస్తే కళ్ళ ఎరుపులు పోటు తగ్గుతాయి. పసుపు కషాయంతో కళ్ళు కడిగి— తడి పసుపు గుడ్డతో కళ్ళు ఒత్తుకుంటూ వుంటే కళ్ళ కలక తగ్గుతుంది

పసుపు పువ్వుల రసాన్ని శోభిమచ్చల పైన కొన్నాళ్ళు పాటు పూస్తే శోభిమచ్చలు పోతాయి. శరీరానికి కాంతి వస్తుంది. ఎవరికైనా తేలు కుట్టినట్లయితే— పసుపుగుండను నిప్పుల మీద జల్లి ఆ పొగను పీల్పించండి కొంతవరకూ బాధ ఉపశమిస్తుంది.

పచ్చిపసుపు నూరి తలకు పట్టించినట్లయితే తలదిమ్ము, తల త్రిప్పు తగ్గుతాయి

పసుపుగుండ పొగను గానీ, పసుపుగుండ జల్లిన వేడినీళ్ళ ఆవిరిని గాని పీల్చినట్లయితే దగ్గు, జలుబు శిరోభారం తగ్గుతాయి.

చెవుల లోంచి రసి, చీము కారుతూ ఉన్నట్లయితే— ఒక వంతు పసుపు ఇరవై వంతులు పటిక రెండూ కలిపి— బాగా చూర్ణించి— ఆ చూర్ణాన్ని దూది పుల్లతో చెవిలోకి చొప్పునట్లు నాలుగైదు రోజులపాటు చెయ్యండి. రసి, చీము కారడం కడుతుంది

నీళ్ళతో పసుపు, సున్నం కలిపి కట్టు కడితే— గోరుచుట్టూ, మశమశాలు, పణుపు మాద మొదలగునవి తగ్గుతాయి. ఈ కట్టు అప్పుడప్పుడు పసుపు నీళ్ళతో తడుపుతూండాలి.

పసుపు నీళ్ళు యాంటిసెప్టిక్ లోషన్ లాగ పని చేస్తాయి.

కంటి రెప్పల మీది వెంట్రుకలు రాలిపోతున్నట్లయితే:— పచ్చి పసుపు దుంపను తెచ్చి దానిని నీడలో ఆరబెట్టి— కాస్త ఆరిన తరువాత ఒకమంచి నిమ్మకాయకు రంధ్రం వేసి— అందులో మూడు దినాలు పాటు ఊరనిచ్చి నాల్గవ నాడు ఆ పసుపు కొమ్మును, అందులోంచి తీసివేసి ఒకరోజు ఎండ బెట్టండి. మళ్ళీ ఆమర్నాడు దానిని మరొక నిమ్మకాయలో పెట్టి ఊరనివ్వండి. మూడు రోజుల పాటు అందులో ఊరేక నాల్గవ రోజున బయటకు తీసి, ఒక రోజంతా ఎండబెట్టండి. ఇదే విధంగా ఏడు సార్లు చెయ్యండి. ఆ తరువాత రోజు ఉమ్మితో (లాలాజలంతో) ఆ పసుపు కొమ్మును అరగదీసి ఆ గంధాన్ని కళ్ళకు కాటుక వలె కొన్నాళ్ళ పాటు పెట్టండి అప్పుడు మరి కంటి రెప్పల మీది వెంట్రుకలు రాలిపోవు. రాలిపోయిన వెంట్రుకలు మళ్ళీ మొలుస్తాయి.

బొల్లిమచ్చలు గాని, తెల్లపొడలు గాని ఉన్నట్లయితే పచ్చిపసుపు కొమ్ము తెచ్చి— బ్రహ్మ జెముడు చెట్టు ప్రమానులో రంధ్రం చేసి— అందులో ఆ పసుపు కొమ్ము ఉంచి, రంధ్రాన్ని దాని మాని కర్రతోనే పూడ్చి— వారం రోజుల పాటు అందులో ఉండనిచ్చి— ఎనిమిదవనాడు ఆ పసుపు కొమ్మును బయటకు తీసి ఆరబెట్టి— రెండుమూడు మాసాల పాటు ఆ పసుపు కొమ్ము యొక్క గంధాన్ని ఆ మచ్చలపై పూస్తూ ఉండండి. మచ్చలు పోతాయి శరీరానికి కాంతి వస్తుంది.

కొంచెం పసుపుగుండ పాలలో కలిపి, అందులో కొంచెం మిరియాల పొడి కలిపి రోజూ రెండు పూటలా యిస్తే జ్వరంతో కూడి ఉన్న దగ్గు, జలుబు తగ్గుతాయి. వట్టి పసుపు గుండ నీళ్ళలో కలిపి యిస్తే జలుబు, దగ్గు నిమ్మళిస్తాయి.

వయస్సుని బట్టి దేహదారఢ్యాన్ని బట్టి పసుపు లోపలికివ్వు మోతాదు 10 మొదలు 30 గోధుమ గింజల ఎత్తు వరకు యివ్వ వచ్చును.

పసుపు అధికంగా లోనికి పుచ్చుకుంటే గుండెకు, ఇంద్రియానికి నష్టం వాటిల్లుతుంది

దీని యొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు.— 1. నిమ్మపండు, 2. పంపరపనాస పండు, 3. నారింజపండు.

సేకరణ: ఆకుండి నారాయణమూర్తి

నాకో తోడు కావాలి

'లేదులెండి. ఇందిర అలాంటిది కాదు—'

'లేదులే, ఇందిర మారిపోయింది. నీకా సంగతి తెలీకపోదులే!—'

క్షణం ఆగి అన్నాను—'ఇంతకీ ఎందుకండీ ఆ విసుర్లూ, పొగరు...'

'ఇదేమిటి? దీని పొగరులో ఇది వందో వంతైనా లేదమ్మకో! అయినా చూడు సీతా, కన్నవాళ్ళంగదా, ఉద్యోగానికి రాజీనామా చేయదల్చుకొన్నది ఒక్క ముక్క మాతో చెప్పి ఉండకూడదూ? ఊహూ— ఇంటికొచ్చేంతవరకూ మాకూ తెలీదనుకో! ఎన్నాళ్ళు సెట్టావే సెలవు అంటే సెల వేమిటే, ఉద్యోగం వదలి వచ్చేశానంది ఆ గుండెలు తీసిన బంటు. అయినా ఎందుకో నీకు తెలుసా?'

ఆశ్చర్యపోయాను— ఏమిటి కారణం? తల్లికీ, తండ్రికీ కూడ చెప్పకుండా...

'నాకేం తెలీదండీ...'

'పోనీ, గొడవేదైనా జరిగిందా అనికూడ అడిగాను. అలాంటివేం లేవే అంది. గొడవా లేక, బాధాలేక ఎందుకొచ్చిన మాయరోగం ఇది—'

నిజమే — ఏదైనా గొడవ జరిగిందేమో !—

ఏదైనా గొడవ అన్నా— అదేగా !— బహుశా ఏ ప్రేమవలలో నైలా చిక్కుకొని పోయిందేమో! బయటకు రాలేక, బాధ భరించలేక—ఏమో—ఒకవేళ అదే కారణమయితే, రాజీనామా మాత్రం సమాధానం కాదు — అది సమస్యనుంచి పారిపోయే తత్త్వం—

'నేను కనుక్కుంటాలెండి అసలేం జరిగిందో ?' అన్నాను ఆవిడను ఓదార్చే ప్రయత్నంలో. కానీ అది మిస్‌ఫైర్ అవుతుందని నాకేం తెలుసు ? ఇందిర వాళ్ళమ్మగారన్నది నాకు షాక్‌లా తగిలింది —'ఏమైనా జరిగే ఉంటుందంటావా ?'

ఏమో, ఏం చెప్పగలం ?— అందామనుకున్నాగాని అనలేదు.

'కాదు సీతా, దీన్నో ఇంటి దాన్నిచేసి చేతులు దులుపుకుందామని ఎన్నేళ్ళనుంచి ప్రయత్నిస్తున్నామో నీకు తెలీందిగాదు. ఇన్ని సంబంధాలు చూసినా, మా దుర దృష్టమో ఏమో, ఒక్కటంటే ఒక్కటి కుదిరిచావడం లేదు. వచ్చే మంగళవారం

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

Bensons-2141-TEL

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టరు

విన్నీ మాస్టర్

3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ (గ్యారంటీతో) నెలకు రు. 10 వంతున చెల్లించి పొందండి. ఇండియాలో అన్ని గ్రామములకు, పట్టణములకు పంపగలము. అసలు ధర రు. 165/-

VISHAL AGENCIES
P. B. 2100, (APW) Delhi-7.

ఇల్లు అమ్మకము

గంజాంజిల్లా, బరంపురం పట్టణములో పాకలవారి వీధిలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం దగ్గరన పాకలవారిఇల్లు (Pucca House) అమ్మబడును. దీని మొత్తపు విస్తీర్ణము 7117 చదరపు అడుగులు. ఇంటి విస్తీర్ణము 4297 చదరపు అడుగులు. ముందు ఖాళీ స్థలము 1320 చదరపు అడుగులు. పెరటి ఖాళీస్థలము 1500 చ. అ. విద్యుత్ శక్తి, మంచినీటి కొళాయిలు, రెండు సెప్టిక్ టాంకులు గలది. రూ॥ 80,000 గాని, పైగాగాని కావలసినవారు యీ క్రింది విలాసమునకు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలెను.

Sri E. V. Rao Naidu,
233/23, Gopabandhu nagar,
Berhampur (Ganjam Dt.) Orissa

నాకో తోడు కావాలి

నాడేమో బెజవాడనుంచి ఇంకోళ్ళు వస్తున్నారు, దీన్ని చూడ్డానికి సెలవు పెట్టి రమ్మని ఉత్తరం రాద్దామనేసరికే వచ్చేసింది ...కనీసం ఇదైనా కుదిరిపోతే...'

నేనేం వినడంలేదు—కాదు నాకసలు వినిపించడంలేదు.

వచ్చే మంగళవారం ... ఈవేళ గురువారం. అదైనా కుదిరితే...అయినా ఎన్ని సంబంధాలు చూశారు. ఒకటా ? రెండా? ఎంత లేదన్నా ఒకపది...ఇంతమంది పెళ్లిచూపులకు వచ్చినా ఒక్కడంటే ఒక్కడు ఇందిరను చేపట్టడానికి సిద్ధపడలేదు. తమాషాగ ఉంది !— ఇంతకన్నా తమాషా —బహుశా మొదటిసారి ఇందిరను చూడ్డానికి వచ్చిన అతనే, ఇందిరను చూసి, దాని చెల్లెల్ని, దానిపేరేమిటి ?... జయంతి, ఊఁ జయంతిని చేసుకుంటాననడం !

ఎంత ఆశ్చర్యంగ ఉంది అది ఈవేళ తలుచుకొన్నాసరే !— ఇందిరకు ఇంకా ఇరవై అయినా వచ్చిఉండవేమో— ఇందిరను చూడ్డానికి ఆవేళ ఎవరో వస్తున్నారని విని సంబరపడ్డాను— ఇందిరను తీసుకెళ్లి కూచోబెట్టారు. ఏవేవో ప్రశ్నలు ఏం చదువుతున్నావనీ, ఏం చేస్తున్నావనీ, వంటవార్పైరా వచ్చునా అనీ, సంగీతసాహిత్యాలలో అభిరుచులున్నవా యని—అన్నీ అనవసరం. ఆ అమ్మాయిలో తనకు నచ్చిన గుణాలున్నాయో లేదో చూసుకుంటే చాలు. అంతేగానీ ఆ అమ్మాయి సంగీత సర్వస్వాన్ని మధించి ఉన్నంత మాత్రాన, లేకపోతే సాహితీసరస్వతి అయినంతమాత్రాన చేసుకోవటం తెలివి తక్కువపని. సంగీతమంటే ఎంత ఇష్టమున్నా, ఇంట్లో కచేరీలు చేసే స్త్రీలను చేసుకోనక్కర్లేదు. సాహిత్యమంటే ఎంత అభిరుచిఉన్నా, సరస్వతిని తెచ్చి ఇంట్లో పెట్టుకోలేం ! కావాల్సింది భార్య! అంతే !!

—నా భావాలు ఇంకా ఒకకొలిక్కి రాక పూర్వమే ఒక బ్రహ్మాండమైన షాక్ తగిలింది నాకు— పెళ్లికొడుకు తల్లి వచ్చి ఇందిర అమ్మతో అన్నమాటలను విని ! ఆ అబ్బాయికి ఇందిరకన్నా జయంతి నచ్చిందిట. జయంతినిస్తే తప్పకుండా చేసుకుంటాడుట—

చేసుకో వచ్చింది ఇందిరను, చేపడతానన్నది జయంతిని !— ఇందిరను చూస్తే జాలి వెయ్యలేదుగానీ జయంతిని చూస్తే మటుకు అదృష్టవంతురాలనిపించింది. ఇంట్లోవాళ్లు పెద్దకూతురికి పెళ్ళి కాకుండా రెండోకూతురి పెళ్లి అనేసరికి కొంత తటపటాయించినా, ఇందిరే పూనుకొని జయంతికి, అతనికి పెళ్లి జరిపించింది. జయంతి పెళ్లితోనే ఇందిర పెళ్ళి చేద్దామని ఎంత ప్రయత్నించినా ఏ సంబంధమూ కుదిరి రాలేదు.

జయంతి పెళ్లయి ఏడేళ్లు అయింది —ఇద్దరు పిల్లలతల్లీ అయింది.

ఇందిరకింకా పెళ్ళోకాలేదు !!

జయంతి పెళ్లితర్వాతే ఉద్యోగంలో చేరింది. ఇందిర చేరిందనే, నేనూ ఇంట్లో పోరి మరీ ఉద్యోగంలో చేరాను ఉద్యోగమంటే ఏదో థ్రిల్ అనుభవిద్దామనుకొన్నా . నీ, చేరాక ఉత్త రొటీన్‌వర్క్ కావడంతో బోర్ అనిపిస్తోంది. అంతమాత్రం చేత రిజైన్ చేస్తానా ? ఉహూ...

ఇందిర వాళ్లమ్మగారు ఇంకా ఏదో చెబుతూనే ఉన్నారు. నేను వెళ్తానని చెప్పకుండా ఆ మాటలమీద కొంత అనాసక్తత ప్రదర్శించేసరికి అవిడే వెళ్ళమన్నారు.

ఇంట్లోకెళ్లేసరికి ఇందిర అమ్మతో కబుర్లు చెబుతోంది. నన్నుచూసి నవ్వుతూ అంది— 'ఏం చెప్పిందే అమ్మ ?—'

'నువ్వే అన్నావుగా, రామాయణం అని...' ఇందిర నేనూ బయలుదేరాం— 'ఏమ్మా ! బాగున్నావా ?', 'సీతమ్మతల్లో, ఎక్కడికి ?—', 'ఎన్నాళ్లు సెల్పారు సెలవు ? వో వారం ?'

—అందుకే నాకింతగర్వం. ఈ ఊళ్లో అడుగెట్టిన క్షణంనుంచీ వెళ్లేంతవరకూ ప్రతివారు పలుకరిస్తూనే ఉంటారు. పంచాయితీ ఆఫీసు కెడుతూ ప్రెసిడెంట్ గారు, పొలాలకు ఎడ్లు తోలుకెడుతూ పాలేరు బూచిగాడు, స్కూలు మాస్టారు నిరంజనంగారు ... అందరూ అందరికీ ఆత్మీయులే !

ఈ రోడ్లమీద నడుస్తోంటే ప్రాణం లేచొచ్చినట్లుంటుంది ! ఈ రోడ్డు కంకరకు కూడ నోచుకోలేదు, అయితేనేం

ఆప్యాయతలతో, ఆదరణలతో అలికినట్లుం టుంది.

పొలాల గట్లమీద నడుస్తోంటే అడిగాను— 'ఎక్కడికే ఇలాగ ?'

'అదిగో, ఆ రావిచెట్టునీడలో కూచుందాం—' అంది ఇందిర.

కూర్చోగానే అడిగాను—ఇంకా ఆలస్యం దేనికి ? చెప్పు—'

నవ్వుతూ అంది ఇందిర— 'ముందు అమ్మ ఏంచెప్పిందో చెప్పు —'

'ముందిది చెప్పు — రిజైన్ చేశావెందుకే?' —

'అబ్బ, మొదలెట్టావ్ నువ్వుకూడ!— అయినా దానిగురించి అందరికీ ఇంత ఇదిగా ఉందేం?'

'ఉండదూ మరి—నీకంటే ఒళ్ళు పొగరుగనుక, కళ్ళకు పొరలున్నాయి కనుక ఇదిగ ఉండదు మా కవేం లేవుగా, అందుకే 'ఇంత ఇదిగ' 'ఉంది.' అన్నాను నేను కోపంగ.

ఇందిర నవ్వుతూ అంది—'మరీ పెద్ద ఆరిందాలా మాట్లాడకు. నా ప్రాణస్నేహితురాల్లా మాట్లాడు. నీ క్కూడా అలాగే అనిపించడం వింతగనే ఉంది. ఒకటడుగుతా చెప్పు — జీవితాంతం ఉద్యోగం చేస్తూనే వుంటాననా మీ ఊహ?'

'కాదు, అలాగని ఉన్నదానికి నీళ్ళొదులుకుంటావని అనుకోలేదు'

'నిజం చెప్పొద్దూ, రిజైన్ చేద్దామని నిర్ణయించుకొనేంత వరకూ నాకు తెలీదు. నిర్ణయించుకొన్న రెండు రోజులలోనే యింటికి వచ్చేశా —'

'మంచి పని చేశావ్—' వెటకారంగ అన్నాను నేను.

'నిజమే, ఉద్యోగం వదిలేసిన తర్వాత నుంచీ ఇప్పటివరకూ అలాగే అనుకొంటున్నాను. కారణాలు తెలుసుకొంటే నువ్వూ అలాగే అంటావ్!—'

'దీనికి కొన్ని కారణాలు కూడ ఉన్నాయేమిటి? ఒళ్ళు పొగరు, అంతే!'

ఇందిర అంత పెద్దపెట్టున నవ్వడం నా జీవితంలో కనీ వినీ ఎరుగను. నవ్వాపుకొంటూ అంది— 'అమ్మ చెప్పింది బాగా వంటబట్టినట్లుంది నీకు—సీతా, ఉద్యోగం వదిలేయడం నాకు మాత్రం సరదా అనుకొన్నావుటే? రేదర్ అయామ్ ఫోర్స్డ్. ఇలా చెబితే అర్థం గాదు నీకు; సరిగా చెబుతా విను! జయంతి పెళ్ళయి ఎన్నేళ్ళయిందంటావ్?'

నేనేం జవాబివ్వలేదు. నాకు ఇందిరంటే మహా తిక్కగ ఉంది.

'ఏడేళ్ళయిందా ? అసలు జయంతి భర్తను నాకోసం చూశారా? పోన్లే. ఈ ఏడేళ్ళలో నా పెళ్ళి చేయలేకపోయారా ?'

నా కర్థం కాలేదు 'అంటే?—'

'అంటేనా? నా మొహం మా అమ్మకు, నాన్నకు నన్నొక ఇంటిదాన్ని చేసే ఊహే లేదంటున్నాను, తెలిసిందా?'

తెలిసిందా? — లేదు. ఏమిటీ దీని ఉద్దేశం?

'సీతా, ఏదో సరదాకు ఉద్యోగం చేద్దామనుకొని చేరాను కానీ అది నా జీవితానికే అడ్డొస్తుందనుకోలేదే! — అమ్మ నాన్నలు ఇపుడెంతగ దిగజారి పోయారో తెలుసా? నెల నెలా నేను తెచ్చే రెండు వందల యాభై రూపాయలకు మూడొందల రూపాయల ఖర్చు ఎదురు చూస్తుంది. మొదట్లో డబ్బు ఏం చేయాలో తోచక పంపేదాన్ని. ఇపుడు, అపుడెందుకు పంపేదాన్నా అని ఏడుస్తున్నా — నీకు తెలీదు సీతా, నేను ఉద్యోగంలో ఉన్నంతకాలం నాకు పెళ్ళి జరగదు—' ఇందిర కంఠం గద్గదంగ మారిపోయింది

ఇందిర ఏం చెబుతోందో, ఆ చెప్పేదాంట్లో ఎంత ఇందిరకు అర్థమౌతోందో నాకయితే తెలీదు. కానీ ఇందిర ఇలా అంటోందేం అసలు? ఇందిరకు పెళ్ళి చేయకూడ దనేదే వాళ్ళమ్మ నాన్నల ఉద్దేశమయితే, వచ్చే మంగళవారం మాట ఏమిటి?'

ఇందిరకు ఇది తెలీదు. తెలిసి ఉండదు. తెలిస్తే ఇదంతా జరగదు.

'కానీ ఇందూ, నీకోసం సంబంధాలు చూస్తూనే ఉన్నారు గదే—?'

'నాన్సెన్స్—చూసేవారు. ఇపుడు మానుకున్నారు. జయంతి పెళ్ళి తర్వాత నాకు చూసిన సంబంధాలెన్నో తెలుసా?—మూడు. జయంతి పెళ్ళయి ఏడేళ్ళయింది! చాలా? ఇంకా చెప్తాను విను, ఆ మూడింటిలోనూ ఒకతను నాకన్న పొట్టి. వరహీనమని వద్దన్నారు. మరొకతనికి నేను నచ్చినా, మేమిస్తామన్న కట్నం నచ్చలేదు. మరో రెండు వేలు ఇస్తామంటే సరే అనేవాళ్ళే! ఆ రెండు వేలు వీళ్ళు ఇవ్వలేక పోయారంటే ? అంత దరిద్రంతో అల్లాడుతున్నారనుకోను. సరే ఆఖరిది—అతనెవరో గౌహతిలో ఉంటాడుట — అస్సాంలో అయితేనేం, అండమాన్స్‌లో అయితేనేం, కూడ పోవాల్సిన దాన్ని నేనయినపుడు వీళ్ళ కేమిటి ?—ఉహూ... ఇదంతా కుట్ర...'

ఛీ—ఏమిటే ఇందిర ఇలా అంటోంది?

'అది కాదే ఇందూ ...' నచ్చ చెప్ప బోయాను నేను.

'నువ్వు ఊరుకోవే సీతా! వీళ్ళ కసలు ఇపుడు డబ్బు పిచ్చి పట్టుకొంది. నా కిపుడు పెళ్ళి చేస్తారనుకో, హో వది



వదిలేసు వేందాకా ఖర్మ! పైపెచ్చు నా జీతం ఇకనుంచి వాళ్ళాశించలేరు. ఔనా?... అమ్మో, ఎంతగ ఆలోచించగలిగారే వీళ్ళు?'

ఆలోచించగలిగింది వాళ్ళుకాదు—ఇందిర.

ఇదంతా ఇందిర కట్టుకొంటున్న కాకిగూడు.

ఇందిర చెబుతూనే ఉంది—'అందుకేనే, అందుకే ఉద్యోగం వదిలేసి వచ్చేశా! వీళ్ళకు కొంత డబ్బుమీద కాంక్ష తగ్గితే, నా పెళ్ళి జరిగే తీరుతుంది. నాకా నమ్మకం ఉంది.'

నాకు నవ్వాలో ఏడ్వాలో అర్థంగాలేదు.

ఉద్యోగం వదిలేసినంత మాత్రాన పెళ్ళి చేయాలని ఉందా? అడిగాను.

'గుండెలమీది కుంపటిలా వుంటే ఏం చేస్తారు? నీకు తెలీదేమో, కాసే చెట్టును ఎవరూ నరకరు-నా చేతిలోంచి డబ్బులు రాలకుంటే ఇంట్లోంచి తరిమేసి తీరతారు నాకు తెలుసు...'

నాకెందుకో ఏహ్యత జనించింది, ఇందిర మాటలు వింటూంటే.

పిచ్చిది-పిచ్చిది కాకపోతే ఇంకేమిటి?

'ఒక్కవిషయం చెప్పనిస్తావా నన్ను? ఈ విషయాలన్నీ నీకై నువ్వే ఆలోచించుకున్నావా? లేకపోతే ఎవరైనా ప్రవేశపెట్టారా?'

'అంత చిన్న పిల్లనేమిటే ఎవరైనా ఏదో అంటే చేసేటందుకు?'

నవ్వొచ్చింది నాకు—'కాదులే, మరీ పెద్దదానివైపోయినందుకే ఆశ్చర్యపోతున్నా. కన్నకూతుర్ని గుండెలమీద కుంపటిగ భావించే తల్లిదండ్రులు నీకే ఉన్నారనుకునే స్థితికి ఎదిగిపోయిన నువ్వా చిన్నపిల్లవు? పోనిద్దూ, జరిగిందేదో జరిగింది కానీ నీకొకటి చెబుతా, నాకేమిస్తావ్?'

నాకో తోడు కావాలి

'నీకా?—ఆ మొగలిపువ్వంటి...' నవ్వుతూ అంది ఇందిర.

'నా సంగతి సరేగానీ, నీకోసం మంగళవారం వస్తున్నారు తెలుసా ?'

—ఇందిర ఆశ్చర్యపోయింది. 'నిజం ?'

'నువ్వు నమ్ము నమ్మకపో! మీ అమ్మా నాన్న నీవేడి భరించలేక సంబంధం చూశారు. ఇది నీ అమోఘమైన తెలివితేటలకు బహుమానం...' వెటకారంగా అన్న నాకు ఇందిర ఇచ్చిన జవాబు ఆశ్చర్యాన్నే కలిగించింది— 'పోనీలెద్దూ, ఇదన్నా కుదిరి వెళ్ళిపోతే అంతే చాలు—'

'నీ తొందరంతా పెళ్ళికోసమేనా? లేకపోతే...'

'ఛీ, పోవే సిగ్గులేనిదానా' అంది ఇందిర నవ్వుతూ, 'అయినా ఈ సంగతులేవీ ఎవరితోనూ అనకు-'

నిజమే! కొన్ని సంగతులు మనతోనే మరణించాలి—అంతే !!

* * *

సోమవారంనాడు నేను ఆఫీసుకు వెళ్ళాల్సి ఉన్నా, మంగళవారందాకా, ఉండి వెళ్ళమని ఇందిర, వాళ్ళమ్మగారు అడగటంతో సెలవు పొడిగించాను-ఆ పెళ్ళి చూపులూ. ఆ తతంగమూ కొంత ఎంజాయ్ చెయ్యొచ్చునని!!

మంగళవారం నాకూ ఇందిరకూ మామూలుగా తెల్లవారలేదు:

ఇందిరను పెళ్ళిచూపులకు తయారు చెయ్యటం, ఆ తర్వాత దాన్ని వేళాకోళం, వెక్కిరింతలతో ఉడికించటం— ఒంటరిగానే అనుకోండి—అంతా నా పనే అయింది. ఈ పనులలో నాకు జయంతిలోటు స్పష్టంగా కనిపిస్తూనే ఉంది.

జయంతికూడ ఉండిఉంటే బాగుండేది!!

వాళ్ళొచ్చారన్నాక ఎవరికీ నేలమీద కాలు నిలవలేదు, అటు ఇటు తిరగను... ఒకటే పనిలేని పని! యథాప్రకారం అన్నీ అడిగారు, చదువు, సంస్కారం, వంటావార్పు, సంగీతం, సాహిత్యం...నాకేమో ఇంటరెస్టు కలిగింది—ఇదేదో కుదిరేలా ఉంది!!

ఫార్మల్‌గా పెళ్ళి చూపులనేవి జరిగాక ఆషామాషీలోకి దిగారు, కాబోయే వియ్యపురాళ్ళు ఇద్దరూ. అక్కడే కూర్చుని ఆ మాటలు వింటూ అక్కడే ఉండిపోయాను. విషయం అటు తిరిగి, ఇటు తిరిగి ఆఖరికి ఇందిర మీదకే మళ్ళింది—ఉద్యోగం గురించి అడుగుతూ 'ఎన్నాళ్ళు పెట్టింది అమ్మాయి సెలవు?' అనడిగారు.

ఇందిర వాళ్ళమ్మగారు క్షణం ఆగి అన్నారు—'సెలవుకాదు లెండి, ఉద్యోగం మానేసింది!' నిర్వికారంగా నిర్లిప్తంగా అన్నట్లుంది.

ఆవిడ తెల్లపోయారు. 'అదేమిటండీ! మా అబ్బాయికి ఉద్యోగం ఉన్న అమ్మాయినే చేసుకోవాలని ఉంది. ఆ సంగతి స్పష్టంగా ముందు మీకు రాశాంకూడా..'

నేను ఇందిరవైపు చూశాను—ఇందిర నా వైపు చూడ్డంలేదు. ఎక్కడో చూస్తోంది. ఇద్దరం లేచి లోపలికి వెళ్ళాం...

'అతడికి ఉద్యోగం చేస్తోన్న అమ్మాయి కాని అక్కర్లేదుట...ఇదంతా మా ఖర్మ...' ఇందిర అమ్మ సణగడం. ఆవిడ మాటలు ఇందిరమీద ఎలా పనిచేస్తాయో నేను ఊహించలేను... ఊహిస్తే ముందు నా గుండెకి గాయం అవుతుంది. అది ఇందిరను వోదార్చే స్థితికాదు. ఆ కళ్ళల్లో అప్పటికే నీళ్ళు నిండుకొన్నాయి. ఆ కన్నీటి సముద్రంలో నేను మునిగిపోతానని భయం వేసింది...ఆ గదిలో చీకటికీ, ఒంటరితనానికీ ఇందిరను బలిపెట్టి, నేను బయటకు నడిచాను. ●